రూ. 5 వేలిస్తేనే బొగ్గు బట్టికి పర్మిట్

- ఎఫ్ఆర్వో వసూళ్ల దందా
- రంజాన్ పండుగ వేళ ముడుపుల డిమాండ్

సుబేదారి, మార్చి 26: వరంగల్ జిల్లా అటవీ శాఖలో పని చేస్తున్న ఓ రేంజ్ ఆఫీసర్ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు. గతంలో హనుమకొండ జిల్లాలో సుదీర్ఘ కాలంగా పని చేసిన ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఏడేళ్లు పని చేసిన ఆ ఎఫ్ఆర్వో తనిఖీల పేరుతో కింది స్థాయి సిబ్బంది, తన వాహన డ్రైవర్‌తో కలప అక్రమ రవాణాదారులు, ఓవర్‌లోడ్ ఇసుక లారీల యజమానుల నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డాడు. హనుమకొండ జిల్లా నుంచి ఏడాది క్రితం వరంగల్ జిల్లా బదిలీ అయినా ఆయన తీరు మారడం లేదు. ఈ జిల్లాలో కూడా టింబర్ డిపోలు, సామిల్స్ నుంచి పర్మిట్‌కు రూ. వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇవే కాకుండా వరంగల్ జిల్లాలో కలపతో తయారు చేసే మూడు బొగ్గు బట్టి కేంద్రాల యజమానులను మామూళ్ల కోసం ముప్పుతిప్పలు పెడుతున్నట్లు తెలిసింది. కర్ర బొగ్గు బట్టి యజమానులు గ్రామాల్లో మురికి తుమ్మ, దురుసన తదితర చెట్లను పెంచిన భూ యజమానుల అనుమతితో దుంగలను వాహనాల్లో తీసుకొని బొగ్గి బట్టిలో కాల్చి వరంగల్ నగరంలో హోటళ్లు, లాండ్రీ షాపులకు విక్రయిస్తుంటారు. ఈ కర్ర బొగ్గుకు మార్కెట్‌లో టన్నుకు రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు డిమాండ్ ఉంది. 40 టన్నుల కర్ర కాల్చితే 15 నుంచి 20 టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. ఈ బొగ్గును బయట మార్కెట్‌లో విక్రయించడానికి స్థానిక ఎఫ్ఆర్వో అనుమతి తప్పనిసరి. దీన్ని అదునుగా భావించి వరంగల్ జిల్లాలోని మూడు కర్ర బొగ్గు బట్టీలను సదరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అక్రమ ఆదాయ వనరులుగా ఎంచుకున్నాడు. బొగ్గు విక్రయ రవాణా అనుమతి కోసం ఒక్కో పర్మిట్‌కు రూ. 5 వేలు లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా పక్క జిల్లాలోనే పని చేయడానికి ఏడాది క్రితం పైరవీతో పోస్టింగ్ తెచ్చుకున్నట్లు తెలిసింది. గతంలో బొగ్గు బట్టి యజమానులు ఒక్కో పర్మిట్‌కు రూ. వెయ్యి నుంచి రూ. 2 వేలు లంచం ఇచ్చేది. ఈయన వచ్చాక ఒక్కో పర్మిట్‌కు రూ. 5 వేలు, అలాగే గ్రామాల నుంచి కర్ర తీసుకొచ్చుకోవడానికి ట్రాక్టర్‌కు రూ. వెయ్యి చొప్పున రేట్ ఫిక్స్ చేసినట్లు తెలిసింది. రంజాన్ సీజన్‌తో ఇటీవల ఓ బొగ్గు బట్టి యజమానికి మార్కెట్‌లో ఎక్కువ గిరాకీ రావడంతో అతడు పెద్ద మొత్తంలో బొగ్గు ఉత్పత్తి చేసి విక్రయించడానికి సిద్ధమయ్యాడు. మరో యజమానికి రంజాన్ పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి ఆర్డర్ వచ్చింది. దీన్ని అదనుగా తీసుకున్న ఎఫ్ఆర్వో పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేయగా, పర్మిట్‌కు రూ. 5 వేలు చొప్పున ఇస్తామని చెప్పారు. అయినా పర్మిట్ ఇవ్వకుండా 15 రోజుల నుంచి ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నట్లు సమాచారం.

'సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తాం'

- ఉపకార వేతనాలు విడుదల చేయాలి
- ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

వినతిపత్రం ఇస్తున్న యాజమాన్యం

నర్సంపేట, మార్చి 26: ఈ నెలాఖరులోగా ఉపకార వేతనాలు విడుదల చేయకపోతే సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తామని నర్సంపేట ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు తేల్చి చెప్పారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశాయి. ఈ సందర్భంగా నర్సంపేట ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత కళాశాలలు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలపైనే ఆధారపడి నడుస్తున్నాయని తెలిపారు. ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఉపకార వేతనాలు అందించకపోవడం వల్ల నిరుద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవానాలకు అద్దెలు చెల్లించలేక యాజమాన్యాలు సంక్షోభానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2023 ఆగస్టు–సెప్టెంబర్‌లో గత ప్రభుత్వం విడుదల చేసిన ఉపకార వేతనాల మంజూరు టోకెన్లకు సంబంధించి దాదాపు రూ. 600 కోట్లకు పైచిలుకు బిల్లులు ప్రస్తుత ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. నేటికీ బిల్లులకు మోక్షం కలగడం లేదని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కళాశాలలు నడపలేకపోతున్నామని యాజమాన్యాలు వాపోయాయి. వెంటనే ఉపకార వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కార్యక్రమంలో నర్సంపేట ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల బాధ్యులు జీజుల సాగర్, శోభన్‌బాబు, తడిగొప్పుల మల్లేశ్, రామకృష్ణ, విజయ్, రమేశ్, సారంగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

jobs Apply Now!

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

CHANGE OF NAME

★I, KAKAVETI SWARNALATHA W/o KAKAVETI BHASKAR, R/o H.No. 2-10-361/1/4/101, Teachers Colony, Phase-II, Waddepally, Hanamkonda. T.G. Have changed my name from KAKAVETI BHARGAVI W/o KAKAVETI BHASKAR to KAKAVETI SWARNALATHA W/o. KAKAVETI BHASKAR for all purposes.
NTW-000

LOST OF DOCUMENT

I, Vasumathi Nyalakonda, W/o Late N.Manikya Rao, Aged: 71 Yrs, R/o 5-11-178/D/6, Swapnalok Complex, Naimnagar, Hanamkonda, Hanumakonda Dist., Giving paper advertisement in Related to Lost of Original Link Sale Deed No. 4731/1994 pertains to Open Plot No 2 in SY No. 59, Admeasuring 555.55 Sq.Yds at rekurthi Village, Karimnagar Dist. Lost document on 23-03-2025 near excise colony, Hanamkonda. If any body finds my above said sale deed, Pls
Call: 8099257551

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎల్ ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- దరఖాస్తుదారులు 25 శాతం రాయితీని వినియోగించుకోవాలి
- 48 గంటల్లోపే ప్రొసీడింగ్స్ జారీ చేస్తాం
- కలెక్టర్ సత్యశారద

నర్సంపేట: ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

నర్సంపేట, మార్చి 26: ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్రమబద్ధీకరిస్తున్న దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. నేరుగా దరఖాస్తుదారులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. 2020 ఆగస్టు 26కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31తో ముగిస్తుందన్నారు. దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రాయితీని వినియోగించుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు రుసుం చెల్లించిన 48 గంటల్లోపే ప్రొసీడింగ్స్ జారీ చేస్తారన్నారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలో 5,732 మంది దరఖాస్తు చేసుకోగా, 293 మంది ఫీజు చెల్లించారని కలెక్టర్ అన్నారు. 186 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు ఇప్పటికే అందించినట్లు మున్సిపల్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆమె వెంట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సంధ్య, టీపీవో వీరస్వామి, సిబ్బంది ఉన్నారు.

మిషన్ భగీరథ సంప్ పరిశీలన

నల్లబెల్లి: మండలానికి భగీరథ తాగునీరు పంపింగ్ చేసే సంప్‌ను కలెక్టర్ సత్యశారద పరిశీలించారు. మండలంలోని నారక్కపేటలో పైపులైన్‌కు రంధ్రం పడి 15 రోజుల నుంచి తాగునీరు వృథాగా పోతున్నది. అధికారులు స్పందించకపోవడంతో ఈ నెల 24న పత్రికల్లో కథనం ప్రచురితమైంది. స్పందించిన కలెక్టర్ పైపులైన్‌కు పరిశీలించి మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మండలంలోని రామతీర్థం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఈ నెల 31లోగా బేస్‌మెంట్ వరకు పనులు పూర్తి చేయాలన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఖిలావరంగల్, మార్చి 26: ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందినట్లు వరంగల్ జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ జీ సుదర్శన్ తెలిపారు. ఎస్ఆర్ఆర్‌తోటకు చెందిన కందగట్ల సుదర్శన్(73) ఈ నెల 25న రైలు కిందపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో అతడి తల, కాళ్లూచేతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మున్సిపాలిటీ నుంచి తండాలను వేరు చేయాలి

వర్ధన్నపేట, మార్చి 26: వర్ధన్నపేట మున్సిపాలిటీలో విలీనమైన తండాలను వెంటనే వేరు చేసి పంచాయతీలుగా మార్చాలని గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం ఆందోళన చేశారు. తండాలు మున్సిపాలిటీలో ఉండడం వల్ల ఇంటి, నల్లా పన్ను, విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని వారు ఆరోపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ధర్నా విరమింపజేశారు.

రుణాల రికవరీని వేగవంతం చేయాలి

వర్ధన్నపేట, మార్చి 26: బ్యాంకు ద్వారా రైతులు, వ్యాపారులు తీసుకున్న రుణాల రికవరీని వేగవంతం చేయాలని డీసీసీబీ సీఈవో వజీర్‌సుల్తాన్ సూచించారు. వర్ధన్నపేట డీసీసీబీలో బుధవారం మూడు మండలాల డీసీసీబీ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందితో సమీక్షించారు. బకాయిదారుల జాబితా ఆధారంగా రుణాలు రికవరీ చేయాలన్నారు. సమీక్షలో ప్రత్యేక అధికారి స్రవంతి, బ్యాంకుల మేనేజర్లు భద్రూనాయక్, సమత, ఎఫ్‌వో సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

భద్రకాళీ హుండీ ఆదాయం రూ. 14.97 లక్షలు

వరంగల్, మార్చి 26: ప్రసిద్ధ భద్రకాళీ ఆలయ హుండీల ద్వారా రూ. 14,97,412 ఆదాయం సమకూరింది. బుధవారం ఆలయ మహా మండపంలో దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ అనిల్‌కుమార్ ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు శేషు, అధికారుల పర్యవేక్షణలో హుండీలు లెక్కించారు.

నేడు జీపీ షాపింగ్ కాంప్లెక్స్ వేలం

రాయపర్తి, మార్చి 26: మండలకేంద్రంలోని వరంగల్–ఖమ్మం జాతీయ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని గ్రామ పంచాయతీ వాణిజ్య సముదాయంలోని ఆరు గదులను ఏడాది నిర్వాహణ కోసం గురువారం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్ తెలిపారు.

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

కరీమాబాద్, మార్చి 26: ఇంట్లో గొడవపడి 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మామునూరు పరిధిలోని సాయినగర్ కాలనీలో నివాసముంటున్న నవీన్–పవిత్ర దంపతులకు ఇద్దరు పిల్లలు. వారి కుమార్తె హంసిని(14) 9వ తరగతి చదువుతున్నది. బుధవారం తల్లిదండ్రులు పనిమీద బయటకు వెళ్లారు. ఇంట్లో ఉన్న పిల్లలు గొడవపడ్డారు. క్షణికావేశంలో హంసిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

కడుపునొప్పి భరించలేక..

గీసుగొండ, మార్చి 26: కడుపునొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఎలుకుర్తిలో జరిగింది. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. నిమ్మకాయల శివ(23) హనుమకొండలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. కొంతకాలంగా అతడు కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎంతకూ నయం కావడం లేదు. మంగళవారం రాత్రి నొప్పి తీవ్రం కావడంతో ఇంట్లో చీరెతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం చూసిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడి తండ్రి లింగమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలి

మాట్లాడుతున్న ఆర్.రామనాథన్

ఖిలావరంగల్, మార్చి 26: గ్రామాలు, పట్టణాల్లో నూతన శాస్త్ర సాంకేతికతతో పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం చైర్మన్ ఆర్.రామనాథన్ అన్నారు. విశ్వంభర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ–సమ్మిట్ 6.ఓను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతతోపాటు మహిళలను పరిశ్రామిక వ్యాపారవేత్తలుగా, స్వయం సంస్థ వ్యవస్థాపకులుగా తీర్దిదిద్దేందుకు భారత ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఏఐ ఆధారిత పరిశోధనలు, నూతన సాంకేతిక ఆవిష్కరణలు చేయాలన్నారు.

గుట్కాలు తరలిస్తున్న మహిళ అరెస్ట్

వరంగల్‌చౌరస్తా, మార్చి 26: నగరానికి గుట్కాలు సరఫరా చేస్తున్న మహిళను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. మహబూబాబాద్ జిల్లా గుండ్లకుంటకు చెందిన సింగిరికొండ విజయలక్ష్మి(42) ఆర్‌టీసీ బస్సులో ప్రయాణిస్తూ వరంగల్ నగరానికి గుట్కాలు సరఫరా చేస్తున్నది. విశ్వసనీయ సమాచారంతో బుధవారం వరంగల్ బస్టాండ్‌లో ఆమెను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని, తనిఖీ చేయగా సుమారు రూ. 53 వేల విలువైన పొగాకు ఉత్పత్తులు లభించాయి. వాటిని స్వాధీనం చేసుకొని ఆమెను స్థానిక పోలీసులకు అప్పగించారు.

నిబంధనలు పాటించాలి

గిర్మాజీపేట, మార్చి 26: ఇంటర్ మూల్యాంకనంలో పాల్గొనే అధ్యాపకులు విధిగా నిబంధనలు పాటించాలని డీఐఈవో డాక్టర్ శ్రీధర్‌సుమన్ సూచించారు. శ్రీధర్‌సుమన్ ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్‌లో పాల్గొనే అధ్యాపకులకు బుధవారం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సహాయక క్యాంపు అధికారులు కాక మాధవరావు, విజయనిర్మల, కార్యాలయ సిబ్బంది రఫీ పాల్గొన్నారు.

'పాలకుల విధానాలతో ఆర్థిక సంక్షోభం'

నర్సంపేట, మార్చి26: పాలకుల వినాశనకర విధానాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ ఆరోపించారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 7, 8న పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఉన్నారు.

'పిన్ పాయింట్ ప్రోగ్రాం' అమలు చేయాలి

కార్మికుల పని తీరును పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్, మార్చి 26: పారిశుధ్య విభాగం అధికారులు పిన్ పాయింట్ ప్రోగ్రాం అమలు చేయాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఆదేశించారు. బుధవారం ఆమె నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూళ్ల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిన్ పాయింట్ ప్రోగ్రాంలో భాగంగా జవాన్లు క్లీనింగ్, స్వీపింగ్, లాగ్ బుక్కులను కచ్చితంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించే జవాన్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సీఎంహెచ్‌వోను ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్, ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. కజీపేట సర్కిల్‌లో 6, కాశీబుగ్గ పరిధిలో 5 బృందాలు నిత్యం రూ. 50 లక్షల చొప్పున పన్ను వసూలు చేయాలని టార్గెట్ విధించారు. సిద్ధార్థ నగర్‌లో రోడ్డుపై ఇసుక పోసిన యాజమానికి జరిమానా విధించాలన్నారు. ఆమె వెంట సీఎంహెచ్‌వో రాజారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి ఉన్నారు.

పర్యావరణ హితమైన జనపనార బ్యాగులు వాడాలి

శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజగోపాల్‌లాల్

కరీమాబాద్, మార్చి 26: ప్రజలు పర్యావరణ హితమైన జనపనార బ్యాగులనే వాడాలని భారతీయ వ్యవసాయ పరిశోధన యాజమాన్య అకాడమీ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజగోపాల్‌లాల్ అన్నారు. పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలోని భారతీయ వ్యవసాయ పరిశోధన నిర్వాహణ సంస్థ ఆర్థిక సౌజన్యంతో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల మహిళలకు పర్యావరణ హితమైన జనపనార బ్యాగులు తయారీ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. జనపనార బ్యాగుల తయారీతో యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ అధికారి డాక్టర్ విజయేంద్రరెడ్డి, కేవీకే సిబ్బంది డాక్టర్ అరుణ్‌జ్యోతి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: డీఎంహెచ్‌వో

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

వర్ధన్నపేట, మార్చి 26: వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో సాంబశివరావు హెచ్చరించారు. మండలకేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కొంతమంది ఆరోగ్య కార్యకర్తలు వృద్ధులు, మహిళలు, పేదలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విషయాలు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. నిత్యం పేదలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

మందపల్లి పల్లె దవాఖాన తనిఖీ

దుగ్గొండి: పిల్లలకు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం సజావుగా సాగాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఐ.ప్రకాశ్ సూచించారు. మండలంలోని మందపల్లి పల్లె దవాఖానను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేశారు. పల్లె దవాఖానలో సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ వనమాల, హెచ్ఈ విద్యాసాగర్‌రెడ్డి, హెచ్‌వీ సంధ్యారాణి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మోడల్ బస్టాండ్ నిర్మాణ సంస్థపై కేసు నమోదు

వరంగల్‌చౌరస్తా, మార్చి 26: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన వరంగల్ మోడల్ బస్టాండ్ నిర్మాణ కాంట్రాక్టు సంస్థ కేవీఎన్ కన్‌స్ట్రక్షన్స్‌పై ఇంతేజార్‌గంజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతేజార్గంజ్ సీఐ షుకుర్ కథనం ప్రకారం.. మోడల్ బస్టాండ్ నిర్మాణం కోసం పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ నిర్వాహకులు ఎలాంటి అనుమతి లేకుండానే బాంబు బ్లాస్టులు చేపట్టడంతో తాత్కాలిక బస్టాండ్ ఆవరణలో నిలిపి ఉన్న భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ధ్వంసమైంది. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఇంతేజార్‌గంజ్ పోలీసులు మంగళవారం రాత్రి నిర్మాణ సంస్థపై కేసు నమోదు చేసి, పేలుళ్లకు వినియోగించిన రెండు కంప్రెషర్ ట్రాక్టర్లను సీజ్ చేయడంతోపాటు పేలుళ్ల కోసం తీసుకొచ్చిన మరో 36 జిలిటెన్ స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. బాంబు పేలుడు కారణంగా ఎగిరొచ్చిన పడిన బండరాయి ప్రయాణికులపై పడి ఉంటే ప్రాణనష్టం జరిగేదని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించిన ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.

రుణాల రికవరీలో జిల్లాకు మొదటి స్థానం

అవార్డు అందుకుంటున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి

ఖిలావరంగల్, మార్చి 26: రాష్ట్ర ప్రభుత్వం 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్త్రీనిధి ద్వారా రుణాలు ఇప్పించడం, రికవరీ చేయడంలో వరంగల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. గ్రామీణ స్థాయిలో సెర్ప్, పట్టణ స్థాయిలో మెప్మా విభాగాలు రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించారు. మెప్మా ఇన్‌చార్జి పీడీ, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవికి అవార్డు అందజేశారు. కాగా, క్షేత్రస్థాయిలో పని చేసి అవార్డు రావడానికి కృషి చేసిన సిబ్బందితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల ప్రోత్సాహం వల్ల అవార్డు దక్కిందంటూ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీఏ కౌసల్యాదేవి హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదమా.. పనిగట్టుకుని చేశారా?

ఖిలావరంగల్‌లో గొర్రెల షెడ్ దగ్ధంపై ఆధారాల కోసం పోలీసుల అన్వేషణ

కరీమాబాద్, మార్చి 26: ఇటీవల ఖిలావరంగల్‌లో గొర్రెల షెడ్ కాలిపోయిన ఘటనపై ఆధారాలు రాబట్టడం పోలీసులకు చాలెంజ్‌గా మారింది. డీసీపీ, ఏసీపీ సైతం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు సైతం బాధితులను పరామర్శించారు. ఈ ఘటన జరిగిన రోజు నుంచి సదరు యజమానిని పోలీసులు విచారిస్తూనే ఉన్నారు. తనకు ఎవరూ శత్రువులు లేరని, ఎవరిపై అనుమానం లేదని పోలీసులకు చెప్పాడు. అయితే, గొర్రెల యజమాని ఎవరికైనా భయపడి అలా చెబుతున్నాడా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. జరిగిన ఘటనా ప్రమాదమా లేక దుండగుల చర్యనా అని పోలీసులు నిర్ధారణకు రాకముందే ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నిందితులను శిక్షించాలని కోరుతూ వరంగల్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాయడం చర్చనీయాశంగా మారింది. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా, అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామన్నారు. రెండు మూడు రోజుల్లో క్లారిటీ వస్తుందన్నారు.

ఆస్తి పన్ను బకాయిలకు ఓటీఎస్

అపరాధ రుసుములో 90 శాతం మాఫీ

వరంగల్, మార్చి 26: మరో ఐదు రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో ఆస్తి పన్ను బకాయిలకు